అండర్-19 టీ20 ఫైనల్లో

## యువ భారత్




సెమీస్‌లో ఇంగ్లండ్‌పై ఘన విజయం

స్పిన్‌తో కట్టడి చేసిన పరుణిక, వైష్ణవి

ధనాధన్ ఇన్నింగ్స్‌తో అదరగొట్టిన త్రిష

ఆదివారం దక్షిణాఫ్రికాతో టైటిల్ పోరు › 12


# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA




› 7

గ్లోబల్ ఇన్నోవేషన్

## పవర్‌హౌస్‌గా భారత్

డిజిటల్ టెక్నాలజీలో గ్లోబల్ ప్లేయర్‌గా మారాం

ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగం


శనివారం SATURDAY 1.2.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ॥ సంచిక (Issue): 237 ॥ వెల (Price) రూ.6.50 | తదియ

శనివారం, సూర్యోదయం: 6-48, సూర్యాస్తమయం: 6-10. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం శుక్ల పక్షం తిథి: తదియ ఉదయం 11-39 వరకు, తదుపరి చవితి. నక్షత్రం: పూర్వాభాద్ర రాత్రి 2-32 వరకు. వర్జ్యం: ఉదయం 10-11 నుంచి ఉదయం 11-40 వరకు. రాహుకాలం: ఉదయం 9-39 నుంచి ఉదయం 11-04 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-48 నుంచి ఉదయం 8-19 వరకు. అమృతకాలం: రాత్రి 7-06 నుంచి రాత్రి 8-35 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# గులాబీ దళమంతా సిద్ధం

# తప్పదిక యుద్ధం

*మీకు ముఖ్యమంత్రి, మంత్రి పదవులు ఎందుకు? పది మందికి మేలు చేయడానికా? లేక తమాషా చేయడానికా? ఓపిక పట్టేకాడికి పట్టినం. ఇప్పటికి 14 నెలలైంది. ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం చేస్తే ఊరుకునేది లేదు. ప్రభుత్వం మెడలు వంచేందుకు ప్రత్యక్ష పోరాటాల కోసం కార్యకర్తలు సిద్ధంగా ఉండాలె.*

*-బీఆర్ఎస్ అధినేత కేసీఆర్*

కాంగ్రెసోళ్లు వస్తే ఏదో చేస్తరని ప్రజలు ఆశపడ్డరు. ఇప్పుడు గోసపడుతున్నరు. అప్పుడు ఇట్లనే అయితదని చెప్పినం. రైతుబంధుకు రాంరాం.. దళితబంధుకు జైభీమ్ అంటరని.. మిమ్మల్ని ముంచుతరని నాడే చెప్పిన. తులం బంగారం ఇస్తామంటే వీళ్ల సంగతేందో చూద్దామని ఓట్లేసింద్రు. ఇప్పుడు మొదటికే మోసమైందని బాధపడుతున్నరు. కైలాసం ఆటల పెద్దపాము మింగినట్టున్నది ప్రజల పరిస్థితి.. ఎటుపడితే అటు నమ్మి ఓట్లేస్తే ఏమైందో ప్రజలకు తెలిసిపోయింది.

*ఒక్క రైతుబంధే కాదు.. అన్నీపోయి గంగల కలిసినయ్. కరెంట్ కథ మళ్లీ మొదటికి వచ్చింది. మార్చి, ఏప్రిల్‌లో ఏం జరుగుతదో తెలియకుండా ఉన్నది. కనీసం మంచినీళ్లు కూడా సరిగ్గా ఇస్తలేరు. ఇదేందని అడిగే నాథుడు లేడు. ఎవరన్న గట్టిగ నిలదీస్తే పోలీసులకు పట్టిస్తున్నరు. ఇదేనా రాజ్యం ? ఇట్లనే ఉంటదా రాజ్యం?*

*- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్*

## ఈ నెలాఖరులో బీఆర్ఎస్ భారీ సభ

- తెలంగాణ రక్షకులుగా ప్రాణాలకు తెగించి పోరాడాలె
- కాంగ్రెస్ సర్కార్‌పై ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధం కావాలె
- 'సంగమేశ్వర-బసవేశ్వర'కు హరీశ్ దండయాత్ర చేయాలి
- ఏదో చేస్తరని ఆశపడ్డరు.. ఇప్పుడు గోసపడుతున్నరు
- కాంగ్రెసోళ్లు దొరికితే ప్రజలు ఉరికించి కొడుతరు
- కరెంట్ కథ మళ్లీ మొదటికి..మార్చి, ఏప్రిల్లో ఎట్లుంటదో!
- కాంగ్రెస్ తెలివితక్కువతనానికి కాగ్ నివేదికే నిదర్శనం
- ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వాన్ని క్షమించం
- వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే.. కాంగ్రెస్ సర్వేనే సాక్ష్యం
- బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్

హైదరాబాద్/ సిద్దిపేట ప్రతినిధి/గజ్వేల్, జనవరి 31(నమస్తే తెలంగాణ): 'ఈ రోజు నేను గంభీరంగా ఉన్నా. మౌనంగా చూస్తున్నా..త్వరలోనే వస్తా' అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పష్టం చేశారు. ప్రజాసమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రత్యక్ష పోరాటాలను లేవదీయాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. తెలంగాణ కోసమే పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అని, రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికీ మేలు జరిగే దాకా బీఆర్ఎస్ పార్టీ రక్షణ కవచంలా నిలుస్తుందని పునరుద్ఘాటించారు. 'ఫిబ్రవరి నెలాఖరులో ఒక బహిరంగ సభ పెట్టుకుందాం. తెలంగాణ శక్తి ఏందో మళ్లోసారి చూపి వీళ్ల మెడలు వంచి భవిష్యత్తు కోసం రాజీలేని పోరాటం చేస్తాం' అని చెప్పారు. శుక్రవారం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం మేదపల్లి మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పటేల్ ఆధ్వర్యంలో పాదయాత్రగా వచ్చిన కార్యకర్తలను › 2వ పేజీలో



తనను కలిసేందుకు 140 కిలోమీటర్లు పాదయాత్ర చేసి ఎర్రవల్లి వ్యవసాయక్షేత్రానికి వచ్చిన సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం మేదపల్లి బీఆర్ఎస్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న పార్టీ అధినేత కేసీఆర్

## గంట స్పీచ్‌కే కాంగ్రెస్ గడగడ

- 5 గంటల్లో 8 మంది కాంగ్రెస్ నేతలు మీడియా ముందుకు
- సీఎం మొదలుకొని అద్దంకి దాకా కేసీఆర్‌ను తిట్టేందుకు పోటీ
- బ్యాలెన్స్ కోల్పోయిన రేవంత్.. బీఆర్ఎస్ ముఖ్యులపై దూషణ

**కేసీఆర్ స్పీచ్‌కు స్పందించిన నేతలు**

రేవంత్, మహేశ్‌కుమార్‌గౌడ్, పొంగులేటి, కోమటిరెడ్డి, మల్లు రవి, ఆది శ్రీనివాస్, జగ్గారెడ్డి, అద్దంకి › 2

- నాడు.. స్వర్ణ యుగం



బీఆర్ఎస్ హయాంలో ఎస్సారెస్పీ కాలువ ద్వారా గోదావరి నీళ్లు పారి బొల్లంపల్లి చెరువు కింద కళకళలాడుతున్న వరి పొలాలు

- నేడు.. ఖర్మ యుగం



కాంగ్రెస్ పాలనలో ఎస్సారెస్పీ కాలువ నీళ్లు రాక సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండలం బొల్లంపల్లిలో ఎండిన వరి పొలంలో గొర్రెలను మేపుతున్న కాపరులు

### కేంద్ర ఆర్థిక సర్వే సాక్షిగా..

# కేసీఆర్ సేవ అద్భుతం

### ...బీఆర్ఎస్ పాలనకు కితాబిచ్చిన ఎకనామిక్ సర్వే

- కేసీఆర్ సర్కార్ హయాంలో తెలంగాణ జిగేల్
- ఐటీ, సేవలు, రియల్ఎస్టేట్ రంగాల్లో అగ్రస్థానం
- రాష్ట్రంలో భారీగా పెరిగిన సాగునీటి వనరులు
- సాగు విస్తీర్ణంలో మూడో స్థానంలో తెలంగాణ
- మిషన్ భగీరథతో ఇంటింటికీ చేరిన స్వచ్ఛజలం
- సొంతపన్ను రాబడిలో దేశంలోనే మొదటి స్థానం
- వీహబ్‌తో మహిళా పారిశ్రామికవేత్తలకు దన్ను



**2024-25 ఆర్థిక సర్వే గణాంకాల్లో సుస్పష్టం**

హైదరాబాద్, జనవరి 31 (నమస్తే తెలంగాణ): 'పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయానికి, సాగునీటి రంగానికి చేసిందేమీలేదు' అని కాంగ్రెస్ చేస్తున్న అడ్డగోలు విమర్శలు వాస్తవ దూరమని తేటతెల్లమైంది. తెలంగాణలో భూముల విలువను పెంచడంలో, ఐటీ, సేవారంగాన్ని విస్తరించడంలో కేసీఆర్ ప్రభుత్వ కృషి ఏమిటో సుస్పష్టమైంది. 'కేసీఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందలేదు' అన్న బీజేపీ నేతల వ్యాఖ్యలకు కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వమే లెక్కలతో సహా ముఖం పగిలేలా సమాధానం ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం శుక్రవారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 2024-25 ఆర్థిక గణాంక సర్వే నివేదిక.. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ సాధించిన › 6వ పేజీలో

# కాంగ్రెస్‌లో కుంపటి!

## ఒక మంత్రి వసూళ్ల దందాపై తిరుగుబాటు

## 10 మంది ఎమ్మెల్యేల రహస్య సమావేశం

- ఉమ్మడి నల్లగొండ, మహబూబ్‌నగర్‌కు చెందిన పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నట్టు సమాచారం
- ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సీక్రెట్ డిన్నర్ భేటీపై సర్వత్రా అనుమానాలు
- సొంత ప్రభుత్వ పనితీరుపై ఎమ్మెల్యేల అసంతృప్తి
- కొందరు మంత్రుల వ్యవహారశైలిపైనా ఆగ్రహం
- పోరాటంలో ఇతర అసంతృప్త ఎమ్మెల్యేలను కూడా కలుపుకొని ముందుకెళ్లాలని నిర్ణయం
- ఎమ్మెల్యేల భేటీ వెనుక ఓ కీలక నేత ప్రోద్బలం?

తెలంగాణలో పలువురు కాంగ్రెస్ అసంతృప్త ఎమ్మెల్యేలు రహస్యంగా సమావేశమైనట్టు అత్యంత విశ్వసనీయంగా తెలిసింది. పక్కా పథకం ప్రకారం.. శుక్రవారం రాత్రి హైదరాబాద్ నగర శివారులోని ఒక యువ ఎమ్మెల్యేకు చెందిన ఫాంహౌస్‌లో జరిగిన సీక్రెట్ డిన్నర్‌లో వీరంతా కలిసినట్టు తెలుస్తున్నది.


ఉమ్మడి నల్లగొండ, పాలమూరు జిల్లాలకు చెందిన పది మంది ఎమ్మెల్యేలు ఈ భేటీకి హాజరైనట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం.

*త్వరలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ భేటీ జరగడం రాజకీయ వర్గాల దృష్టిని ఆకర్షించింది. ఇంతటి కీలక సమయంలో జరిగిన ఈ భేటీ వెనుక కాంగ్రెస్ పార్టీకే చెందిన ఒక కీలక నేత ప్రోద్బలం ఉండి ఉండవచ్చుననే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.*

హైదరాబాద్ జనవరి 31(నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలన పూర్తయిన నేపథ్యంలో తమ రాజకీయ భవిష్యత్తు మీద ప్రధానంగా అసంతృప్త ఎమ్మెల్యేలు చర్చించినట్టు తెలిసింది. అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ప్రభుత్వం నుంచి ఎటువంటి సహకారం అందడం లేదని, ఎమ్మెల్యేల వ్యాపార లావాదేవీల్లోనూ ముఖ్యనేత సోదరులతోపాటు కీలక మంత్రులు వాటాల కోసం వేధిస్తున్నారని, కాంట్రాక్టు బిల్లుల చెల్లింపుల్లో 14% కమీషన్లు లేకుండా ఒక్క రూపాయి కూడా విడుదల చేయడం లేదనే అంశాలు ఎమ్మెల్యేల మధ్య చర్చకు వచ్చినట్టు తెలిసింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అసంతృప్త ఎమ్మెల్యేలు అనుసరించాల్సిన వ్యూహం మీద కూడా చర్చించినట్టు సమాచారం. ఇటీవల నూతన సంవత్సర శుభాకాంక్షలు › 8వ పేజీలో

### కిషన్‌రెడ్డిపై బరాబర్ కేసు పెట్టాల్సిందే!

- ఈ విషయమై ప్రభుత్వంతో మాట్లాడుతా:పొన్నం
- భారతమాతకు హారతి వేడుకలో పాల్గొన్న కిషన్‌రెడ్డి
- కార్యక్రమంలో అగ్నిప్రమాదం, ఇద్దరు దుర్మరణం › 8



తెలంగాణలో మొదటి

### గిలియన్‌బరే కేసు!

- కిమ్స్‌లో చికిత్స పొందుతున్న మహిళ
- నిర్ధారించని సిద్దిపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ › 8

### నేడు కేంద్ర బడ్జెట్

లోక్‌సభలో ప్రవేశపెట్టనున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల › 7


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN Vencobb No.1 Tastiest Chicken

Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 68 | 98 | 174 |
| | **Retail Live Bird kg** | **Skin Less kg** |
| | 120 | 198 |

Conditions Apply.

Issued in the interest of consumers


## అసెంబ్లీ ఆఖరుదాకా..

# అంతే సంగతా!

### సహేతుక సమయమంటే సభాకాలం అయిపోవడమా?

### ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై సుప్రీంకోర్టు సూటి ప్రశ్న

- నోటీసుల జారీకే 10 నెలల సమయం తీసుకుంటారా?
- ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలెప్పుడో వారంలో చెప్పండి
- తెలంగాణ అసెంబ్లీ కార్యదర్శిని ఆదేశించిన సుప్రీంకోర్టు
- బీఆర్ఎస్ పిటిషన్‌పై తదుపరి విచారణ 10కి వాయిదా

హైదరాబాద్, జనవరి 31 (నమస్తే తెలంగాణ): పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలంటూ దాఖలైన పిటిషన్లపై ఎప్పటిలోగా నిర్ణయం తీసుకుంటారో తెలుసుకొని చెప్పాలని అసెంబ్లీ కార్యదర్శిని సుప్రీంకోర్టు శుక్రవారం ఆదేశించింది. బీఆర్ఎస్ నుంచి గెలుపొంది కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత విషయంలో స్పీకర్ › 11వ పేజీలో



*'రీజనబుల్ టైం..' అంటే ఎంతనో చెప్పండి.. శాసనసభ గడువు ముగిసే వరకు నిర్ణయం తీసుకోకుండా ఉండటమే సముచిత సమయమా? మహారాష్ట్ర స్పీకర్ మాదిరిగా వ్యవహరిస్తారా? ఫిరాయింపు ఎమ్మెల్యేలపై గత ఏడాది మార్చిలో ఫిర్యాదులు అందితే పది నెలలకు నోటీసులు ఇచ్చారంటే ఏమనుకోవాలి?*

*-సుప్రీంకోర్టు ధర్మాసనం*

### పార్టీ మారితే రాజీనామా చేయాల్సిందే

- మళ్లీ పోటీ చేసి గెలవాలి.. అప్పుడే ప్రజాస్వామ్య నైతికతకు అర్థం
- రాజీనామా చేయకపోవడమంటే ప్రజా తీర్పును అవమానించడమే
- వారిని ఏంచేయాలో ప్రజలకు తెలుసు.. కేరళ హైకోర్టు వ్యాఖ్యలు › 11






› 5

సింగరేణి కార్మికుడి

### ఆత్మహత్య

- సీనియార్టీకి తగ్గ పోస్టింగ్ ఇవ్వకుండా సింగరేణి అధికారుల వేధింపులు!
- 10 రోజులు వేడుకున్నా దక్కని న్యాయం
- మనస్తాపానికి గురై కరీంనగర్‌లోని తన నివాసంలో సంతోష్ ఆత్మహత్య



› 5

విధుల్లో ఒత్తిడి భరించలేక కానిస్టేబుల్

### బలవన్మరణం!

- జత కలిసిన ఆర్థిక కారణాలు
- మాదన్నపేట పీఎస్‌లో విధులు
- అంబర్‌పేట నివాసంలో సూసైడ్

- ఉస్మానియా దవాఖాన భవనానికి సీఎం భూమిపూజ



ఉస్మానియా దవాఖాన కొత్త భవన నిర్మాణానికి గోషామహల్ పోలీస్ గ్రౌండ్‌లో భూమిపూజ చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



ఉస్మానియా దవాఖానను గోషామహల్ పోలీస్ స్టేడియంలో నిర్మించవద్దని ఆ ప్రాంత వాసులు డిమాండ్ చేస్తున్నారు. గోషామహల్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఆందోళన చేస్తున్న స్థానికులను అరెస్టు చేస్తున్న పోలీసులు › 8

## ఉస్మానియా దవాఖాన ఇక్కడొద్దు

- గోషామహల్ ప్రాంత వాసుల ఆందోళన.. ఇప్పుడున్న చోటే నిర్మించాలని డిమాండ్
- పోలీసుల బందోబస్తు నడుమ ఉస్మానియా దవాఖాన భవనానికి సీఎం భూమిపూజ



### పూర్ లేడీ.. పూర్ థింగ్

- రాష్ట్రపతి ముర్ముపై సోనియా వ్యాఖ్యలు
- సోషల్ మీడియాలో వీడియో సంభాషణ వైరల్
- రాజకీయంగా పెను దుమారం రేపిన వ్యాఖ్యలు › 7

*సోషల్ మీడియాలో వైరలైన వీడియోలో వినిపించిన మాటలివి.*

**'The poor lady, the president, was getting very tired by the end.. she could hardly speak, poor thing.''**